
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 327 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 6-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు




## - కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే - దళితులకే కాదు.. తెలంగాణ సమాజానికే అవమానం - బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం - అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వన్‌నేషన్):** "కన్నతల్లిని అవమానకరంగా మాట్లాడితే.. ఏ కొడుకుకైనా రక్తం మరగదా? స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మనసు గాయపడేలా బీఆర్ఎస్ వ్యవహరించింది. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కు కలిగిన అవమానం కాదు. మాతోపాటు సభకు, యావత్ తెలంగాణ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానమని, సభాపతిని గౌరవించటం మన సంప్రదాయమని, అలాంటి స్పీకర్‌పై సభ్య సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వ్యాఖ్యలు చేయటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను సభకు జరిగిన అవమానంగా భావించి సోమవారం అసెంబ్లీలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అనుచిత భాషతో దూషించటం క్షమించరాని నేరమని మండిపడ్డారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా

4లో




## - ప్రజల ఓటే గీటురాయి.. 2029లో మెరుగైన ఫలితాలు రావాలి - పార్టీగా బలపడటం, కూటమి ఐక్యత.. రెండూ ముఖ్యమే: బాబు - పార్టీ ఏదైనా పనిచెబితే దానికే ప్రాధాన్యమివ్వాలి: లోకేశ్

**అమరావతి, సెప్టెంబర్ 7 (వన్‌నేషన్):** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దని.. ఫ్యాక్ట్(నిజం)తో గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. గొడ్డలి పార్టీ.. ఉగ్రవాదుల తరహాలో హిట్-రన్-హైడ్ విధానాన్ని అనుసరిస్తోందని మండిపడ్డారు. చెడు గురించి చెబితేనే మంచి విలువ తెలుస్తుందని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని వెంటిలేటర్‌పై పెట్టి, వ్యవస్థలను ధ్వంసం చేసిందని అన్నారు. వీటన్నింటినీ పదేపదే ప్రజలకు వివరించాలని సూచించారు. పాలకుడు ఏవిధంగా ఉండకూడదో అనేదానికి గొడ్డలి పార్టీ నేత ఓ కేస్ స్టడీ అని వ్యాఖ్యానించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరైన ఈ సమావేశంలో నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మంచి పనిపై విమర్శలు చేసేందుకు గొడ్డలి పార్టీ సిద్ధంగా ఉంటోందని సీఎం అన్నారు.

గతంలో టన్నెల్ బోరింగ్ మెషిన్ అడ్డంగా ఉన్నప్పటికీ పనులు పూర్తి కాకపోయినా వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామంటూ డ్రామాలాడారని, ఆ ప్రాజెక్టును ఇప్పుడు పూర్తి చేసి ప్రారంభిస్తే అది ఎప్పుడో పూర్తి చేసేశామని మాట్లాడుతున్నారని ఆక్షేపించారు.

# హైదర్‌నగర్‌లో అక్రమ నిర్మాణంపై వేగంగా చర్యలు: ప్రజల డిమాండ్

## - సెట్బ్యాక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారా? కుకట్‌పల్లిలో అక్రమ నిర్మాణంపై చర్యలేవి.

**శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (వన్ నేషన్):** కుకట్‌పల్లి శ్రీనివాసనగర్ నివాసితులు, శ్రీనివాసనగర్ పరిధిలో ఉన్న ప్లాట్ నం. 38 (సర్వే నం.114) వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యజమానికి అనుమతించిన ప్లాన్ ప్రకారం స్టిల్ట్‌తో పాటు మూడు అంతస్తులకే పరిమితం కావాల్సి ఉన్నా, సెట్బ్యాక్ నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే అనుమతించిన పరిమితికి మించి అనధికారంగా నిర్మాణం చేస్తున్నారని చెబుతున్నారు.



ఇదివరకు జిహెచ్ఎంసి చర్యలు తీసుకుని నిర్మించిన గోడలను కూల్చివేసినా, యజమాని మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభించారని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లంఘన గుర్తించి చర్య తీసుకున్న తర్వాత కూడా నిర్మాణం తిరిగి ఎందుకు కొనసాగిస్తున్నారని అర్థం కావడం లేదని, ఇప్పుడు అదనంగా మరిన్ని అంతస్తులు జోడించాలనే ప్రయత్నాలు కనిపిస్తున్నాయని వారు అంటున్నారు. పబ్లిక్ సేఫ్టీ దృష్ట్యా వెంటనే పనులను ఆపించి, అనుమతి లేని భాగాలను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు.



ఇటీవలే గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో అనుమతి లేని ఏడు అంతస్తుల భవనం కూలి మరణాలు సంభవించిన విషయం నివాసితులకు గుర్తుంది. ఆ ఘటన తర్వాత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అక్రమం, ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాలపై కూల్చివేత డ్రైవ్‌లను మరింత పెంచారని చెబుతున్నారు. కుకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ వంటి ప్రాంతాల్లో చిన్న ప్లాట్లలో కూడా సెట్బ్యాక్ ఉల్లంఘనలు గుర్తించి చర్యలు తీసుకున్నారని, అందుకే హైదర్‌నగర్ కేసును కూడా అదే రీతిలో చూడాలని స్థానికులు కోరుతున్నారు. కుకట్‌పల్లి సర్కిల్‌లో అధికారులు న్యాయంగా, వేగంగా, బాధ్యతతో చర్యలు తీసుకోవాలని నివాసితులు అభ్యర్థిస్తున్నారు. అనుమతి లేని నిర్మాణ భాగాలను వెంటనే కూల్చివేయడంతో పాటు, మరింత నిర్మాణం జరగకుండా పూర్తిగా నియంత్రణ ఉండేలా చూడాలని, అనుమతి ఆర్డర్, భవన నిబంధనలకు వ్యతిరేకంగా అదనపు అంతస్తులు చేర్చకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 07 (వన్ నేషన్):** సహభావన ఏ బ్లాక్‌లో నూతన ఓపెన్ జిమ్ ప్రారంభం నాగోల్ డివిజన్ పరిధిలోని సహభావన ఏ బ్లాక్‌లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీలలో అవసరమైన మౌలిక వసతులతో పాటు వ్యాయామ సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఓపెన్ జిమ్‌ను కాలనీవాసులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, విశ్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డా. పెరుక రాజుకు 'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'

### సైనికుడిగా దేశసేవ... సాహితీవేత్తగా భాషల మధ్య భావవారధి - రవీంద్రభారతిలో ఘనంగా పురస్కార ప్రదానం




**హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వన్‌నేషన్):** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కళా సాంస్కృతిక ఫౌండేషన్, మన సినిమా చాంబర్ తెలంగాణ, నవభారత్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం పురస్కార ప్రదానోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రముఖ జాతీయ కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు, బహుభాషావేత్త డా. పెరుక రాజుకు ప్రతిష్ఠాత్మక 'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'ను ప్రదానం చేశారు. భారతీయ భాషల మధ్య సాహిత్య భావాలను, సంస్కృతులను అనుసంధానిస్తూ ఆయన చేస్తున్న విశిష్ట అనువాద సేవలకు, సామాజిక స్పృహతో కూడిన సాహిత్య కృషికి గుర్తింపుగా ఈ పురస్కారంతో సత్కరించారు.

కూలీ--రైతు కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన డా. పెరుక రాజు ప్రస్తుతం భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా దేశానికి సేవలందిస్తున్నారు. సైనిక బాధ్యతలను నిర్వర్తిస్తూనే కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడిగా సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే 13 సాహితీ సంపుటాలను వెలువరించిన ఆయన, తెలుగు, ఆంగ్లంతో పాటు పలు భారతీయ భాషల సాహిత్యాన్ని పరస్పరం పరిచయం చేస్తూ భాషల మధ్య భావవారధిగా నిలుస్తున్నారు. ఆయన రచనల్లో దేశభక్తి, మానవత్వం, సామాజిక బాధ్యత, శ్రమజీవుల జీవన వాస్తవికత, సాంస్కృతిక ఐక్యత ప్రతిఫలిస్తాయి.

పురస్కారం అందుకున్న అనంతరం డా. పెరుక రాజు మాట్లాడుతూ, "ఈ గౌరవం నాది మాత్రమే కాదు. భాషల మధ్య గోడలు కాకుండా వారధులు నిర్మిస్తూ, మానవత్వాన్ని నమ్మి అక్షరాన్ని సృజించే ప్రతి సాహితీవేత్తకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నాను. అనువాదం అంటే కేవలం పదాలను మరో భాషలోకి తీసుకెళ్లడం కాదు; ఒక హృదయాన్ని మరో హృదయానికి చేరవేయడం" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు డా. పెరుక రాజును పుష్పగుచ్ఛంతో స్వాగతించి, సన్మాన పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి లి'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'లిను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ రంజిత్, రాజేందర్, సినీ రచయిత రమేశ్, మన సినిమా ప్రతినిధులతో పాటు చలనచిత్ర దర్శకులు, సినీ ప్రముఖులు, రచయితలు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

డా. పెరుక రాజుకు ఈ పురస్కారం లభించిన సందర్భంగా సాహితీ మిత్రులు, అభిమానులు, 'మై గిఫ్ట్' సభ్యులు, పుట్టినూరు ప్రజలు, సైనిక మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా, డా. పెరుక రాజు రచించిన 'జవాన్' తెలుగు కవితా సంపుటి, All Is Well ఆంగ్ల కవితా సంపుటి త్వరలో పాఠకుల ముందుకు రానున్నాయి. సైనిక జీవితం, సమాజం, మానవత్వం, జీవనానుభవాలను అక్షరబద్ధం చేసిన ఈ రచనలు ఆయన సాహిత్య ప్రస్థానంలో మరో రెండు మైలురాళ్లుగా నిలవనున్నాయి.

### జీవనది ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ భాగ్యనగర్ 320డి ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు




**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ , సెప్టెంబర్ 07:** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జీవనది ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ భాగ్యనగర్ 320డి, సంయుక్తంగా సంస్థ అధినేత శ్రీమతి. ఇంటి. లక్ష్మి దుర్గ మన్సురాబాద్ ప్రైమరీ స్కూల్స్ ఉపాధ్యాయులు సరిత, కవిత,స్వరాజ్యం, మరియు మాలతీ ను వారి యొక్క విశిష్ట సేవా, ఉపాధ్యాయ వృత్తి పట్ల వారికి గల అకుంఠిత భావాన్ని గుర్తించి వార్ని ప్రశంసా పత్రం తో సత్కరించారు. ఉపాధ్యాయుడు లేకపోతే అసలు సమాజం మొత్తం అస్తవ్యస్తాం అయిపోతుంది.. సమాజానికి కావాల్సిన ఒక డాక్టర్, ఒక పోలీస్, ఒక న్యాయవాది.. ఒక సైనికుడు.. ఒక ఐ.ఏ.ఎస్ ఇలా ఎంతో మందిని తమచేతులమీద సమాజానికి అందించే గురువులు.. వీర్ని మనం గుర్తించి వార్ని సన్మానించుకోవడం.. మన భాద్యత.. అది మనకి గౌరవంగా భావించి.. ఈ చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పర్యావరణంలో భాగంగా వినాయక చవితి కి మట్టి వినాయక ప్రతిమలనే వాడలని స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించి మట్టి వినాయక పోస్టర్ పట్టుకుని మట్టి వినాయకుని వాడదాం పర్యావరణం కాపాడదాం అని పిల్లలు స్లోగన్ ఇవ్వడం జరిగింది.

# ఆటో కార్మికుల హామీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట

### - ఆటో కార్మికుల హక్కుల కోసం- హామీల అమలు కోసం మనమంతా ఒక్కటై పోరాడుదాం!



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 06 (వన్ నేషన్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్‌బీనగర్ భారస పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చైతన్యపురి డివిజన్ పరిధిలోని బాబు కాంప్లెక్స్ నుండి చైతన్యపురి వరకు ఆటో కార్మికుల మద్దతుగా పోరుబాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులపై భారం పెంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు.ముఖ్యంగా పలు ప్రధాన డిమాండ్లు తెలిపారు. దానిలో భాగంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి ఆటో నడుపుతూ భారీ ఆటో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇట్టి పోరుబాట కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,పద్మ నాయక్ డివిజన్ల భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్,ఓరుగంటి వెంకటేష్,చంద్రశేఖర్ రెడ్డి,విశ్వప్రేమ్ కుమార్,శివ ప్రకాష్ మరియు పలువురు ఆటో కార్మికులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి అన్ని విధాలా అండగా ఉంటాం

### - ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలి




**కొత్తపేట; సెప్టెంబర్, 6 (వన్ నేషన్) :** ఆర్యవైశ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం అన్ని విధాలా అండగా ఉంటామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. కొత్తపేటలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన సంఘం కార్యవర్గ సభ్యులను అభినందించి, వారి సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సమాజం ఎప్పటి నుంచో సేవా కార్యక్రమాలకు, ధార్మిక కార్యక్రమాలకు, సామాజిక సేవకు ముందుంటుందని అన్నారు. సమాజంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా సంఘాలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యవైశ్యులలో విద్యార్థులు, యువత, మహిళలు, వ్యాపారులు, ఉద్యోగులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక ప్రోత్సాహం వంటి అంశాల్లో అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుండాలని తెలిపారు.యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలి అని ఆయన అన్నారు.ఆర్యవైశ్య యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను పెంచాలని చెప్పారు.మహిళలు కూడా సామాజిక, ఆర్థిక రంగాల్లో ముందుకు రావాలని, మహిళా సాధికారతకు సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.ఐక్యతే సమాజానికి బలం అని ఆయన అన్నారు. ఆర్యవైశ్య సమాజం మరింత బలపడాలంటే అందరూ ఐక్యంగా ఉండాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చా రు. వ్యక్తిగత విభేదాలకు అతీతంగా సమాజ ప్రయోజనాల ను ముందుకు తీసుకెళ్లాలని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులు సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, పేదలు మరియు అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఉప్పల శ్రీనివాస్ గుప్త స్పష్టం చేశారు. సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, గుండా మల్లయ్య, నరసింహులు గుప్తా, సురేందర్, ఎల్వి కుమార్, డాక్టర్ రాజయ్య గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కరుణాకర్ చీకోటి, కార్యదర్శులు, సలహాదారులు, నూతన కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సమాజ సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి సంఘ అభివృద్ధి, సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# గణేష్ చతుర్థి వేళ భారీ వర్షాలు!

**హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వన్ నేషన్):** తెలంగాణలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సెప్టెంబర్ 13 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు, బలమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. ముఖ్యంగా గణేష్ చతుర్థి వేడుకల సమయంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రెండు ఉపరితల ఆవర్తనాలు (ఖూజ/బలహీన అల్పపీడనం), తూర్పు-పశ్చిమ షీర్ జోన్ ప్రభావంతో ఈ వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థ తెలంగాణ పరిధిలోనే కేంద్రీకృతమయ్యే అవకాశం ఉండటంతో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముంది. భారీ వర్షాలకు ముందుగానే సెప్టెంబర్ 10, 11 తేదీల నుంచి ఉరుములతో కూడిన వర్గాల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు బలమైన ఉరుములు, మెరు పులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించారు.

# ఉపాధ్యాయుల సేవలకు లయన్స్ ఘన సత్కారం




ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 07 (వన్ నేషన్): సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని, వారు కేవలం విద్యను బోధించేవారు మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేసే మహనీయులని వక్తలు కొనియాడారు.

జిల్లా కోఆర్డినేటర్ లయన్ తాలింఖానా సతీష్, ఈవెంట్ ఛైర్పర్సన్ లయన్ భరత్ రాజ్ వల్లశీ ఆధ్వర్యంలో నిర్వహించిన "లయన్స్ టీచర్స్ హానరింగ్ ప్రోగ్రామ్" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ శతసహస్రావధాని గరికిపాటి నర్సింహారావు ని,లయన్స్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గరికిపాటి మాట్లాడుతూ,

"ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మార్చగలడు... ఒక మంచి విద్యార్థి ఒక కుటుంబాన్ని మార్చగలడు... మంచి కుటుంబాలు కలిసి ఒక సమాజాన్ని మార్చగలవు... అందుకే సమాజ మార్పుకు అసలైన శిల్పులు ఉపాధ్యాయులే" అని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు విలువలు, క్రమశిక్షణ, మానవతా దృక్పథం, దేశభక్తి వంటి సుగుణాలను అందిస్తున్న ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 320ఏ జిల్లా గవర్నర్, సురేష్ జగ్గని, ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం లయన్స్ సంస్థ సామాజిక బాధ్యతలో ఒక ముఖ్యమైన భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీడీజీ లు లయన్స్ నాయకులు, ఉపాధ్యాయులు, మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. "గురువు వెలిగించిన జ్ఞానదీపం... తరతరాలకు వెలుగునిచ్చే మహాజ్యోతి." ఉపాధ్యాయుల సేవలకు గౌరవం, వారి కృషికి గుర్తింపు, విద్యారంగానికి ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

**- ఎల్బీనగర్ నియోజకవర్గ భారస నాయకులు**



ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 07 (వన్ నేషన్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు,6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని భారస నాయకులు డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి, నేటికీ అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను అందించాలని కోరుతూ సరూర్ నగర్ ఎం.ఆర్.ఓ కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం తదితర హామీలను అమలు చేయాలి. రైతులకు రైతు భరోసా, ప్రతి పంటకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ వంటి హామీలను నెరవేర్చాలి. రైతు కూలీల సంక్షేమానికి రూ.12,000 సహాయం అందించాలి. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి. విద్యార్థులకు విద్యా భరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపుతో పాటు విద్యార్థుల సంక్షేమ హామీలను అమలు చేయాలి. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన పెన్షన్లు అందించాలి. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం అందించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థులు, యువజనులు, రైతులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. గ్రామాలు, పట్టణాల్లో పెండింగ్లో ఉన్న పారిశుద్ధ్య, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని ఎన్నికల హామీలను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,జిట్ట రాజశేఖర్ రెడ్డి,భవాని ప్రవీణ్ కుమార్,పద్మానాయక్,సాగర్ రెడ్డి,జిన్నారం విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చిరంజీవి,వరప్రసాద్ రెడ్డి,సత్యంచారి,శ్రీశైలం యాదవ్,రాజిరెడ్డి,తోట మహేష్ యాదవ్,జక్కిడి మల్లారెడ్డి మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ గోపయ్యకి టీ యుఎస్ ఎస్ రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సన్మానం



హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వన్‌నేషన్): ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ భవనం సమూదాయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బర్కత్ పురా అవంతి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ సోమేశ్వర రావు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సన్మానిస్తున్న దృశ్యం



హైదరాబాద్ సెప్టెంబర్07 (వన్ నేషన్) : విద్యుత్ రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గోపయ్యకి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి (టీ యు ఎస్ ఎస్ ) రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గోపయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జోన్ పరిధిలోని సరూర్ నగర్ , సైబర్ సిటీ ,వికారాబాద్ ,రాజేంద్రనగర్ సర్కిళ్ల ఎస్ ఈ ల సమన్వయంతో విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించటానికి చర్యలు తీసుకుంటామని సీ ఈ తెలిపారు.

# హ్యాట్సాఫ్ సిబిఎన్ సార్

నారాచంద్రబాబు నాయుడు అనే నేను అంటూ 1995లో మొదలైన చారిత్రక ప్రస్థానం తెలుగునేల రూపురేఖలనే మార్చేసింది. మొన్న వెలిగొండ నిన్న గోదావరి జలాలు తరలింపులకలను సాకారం చేశారు. భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు. మాట ఇచ్చారు. నిలబెట్టుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్ళ సిద్ధాంతంతో రాష్ట్రాన్ని శరవేగంగా ముందుకు తీసుకుని వెళ్ళుతున్న అపర చాణక్యుడు చంద్రబాబు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని, పార్టీని ముందుకు నడిపించడంలో ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు. క్లిష్టమైన రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లోనూ తక్షణ నిర్ణయాలు తీసుకోవడంలోనూ, భవిష్యత్తును అంచనా వేయడంలోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించడం, ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు అందించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువను ప్రారంభించడం వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయన అపర భగీరథుడుగా పేరు తెచ్చుకున్నారు.

దశాబ్దాల వెలిగొండ కలను సాకారం చేసిన కలియుగ భగీరథుడు ఆయన.ఒక్క వెలిగొండ మాత్రమే కాదు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండి గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకు వచ్చిన ఘనత కూడా ఆయనదే.అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం చంద్రబాబు నైజం

### విజనరీ లీడర్

చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో ఆరితేరిన వ్యక్తి. ఆయన రాజకీయ జీవితాన్ని దగ్గరగా గమనించినవారికి ఈ విషయం కొత్తేమీ కాదు. కాలం మారితే ఆయన రాజకీయ భాష మారుతుంది. పరిస్థితులు మారితే వ్యూహం మారుతుంది. అవసరమైతే తన పాత ఇమేజ్కు కూడా కొత్త రంగు అద్దుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. రాజకీయ చతురత, వ్యూహ రచన, ప్రత్యర్థి అడుగులను ముందే పసిగట్టడం వంటి విషయాల్లో చంద్రబాబు దిట్ట అని ఆయనను అభిమానించే రాజకీయ పండితులు తరచూ చెబుతుంటారు. అయితే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఆయన చూపిస్తున్న ఉత్సాహం ఒక ఎత్తయితే.. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే తీరు అద్భుతం.

వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను పూర్తిచేసి నీటిని విడుదల చేసిన సందర్భంగా చంద్రబాబు కృష్ణమ్మకు సాష్టాంగ నమస్కారం చేశారు. ఇది కేవలం ఒక కార్యక్రమంలో భాగంగా చేసిన సాధారణ రాజకీయ హావభావంగా కొందరు చూడొచ్చు. కానీ చంద్రబాబు రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే ప్రతి సంకేతానికీ ఒక అర్థం ఉంటుందనే వాదన కూడా లేకపోలేదు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఇప్పుడు ఒక్కొక్కటిగా కదులుతున్నాయన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం ఇందులో కనిపిస్తుంది. ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు వంటి ప్రాంతాల్లో నీటి సమస్య రాజకీయంగా ఎంత కీలకమో చంద్రబాబుకు బాగా తెలుసు. అందుకే ప్రాజెక్టు పూర్తయింది, నీరు వచ్చింది అన్న దానికంటే.. ఆ నీటితో రైతు జీవితంలో మార్పు వస్తుందన్న భావనను బలంగా నాటే ప్రయత్నం చేస్తున్నారు.

ఆ తర్వాత పోలవరం ఎడమ కాల్వ ద్వారా నీటిని విడుదల చేసిన సమయంలో గోదారమ్మకు కూడా అదే తరహాలో సాష్టాంగ ప్రణామం చేయడం ఆసక్తిని పెంచింది. ఒకప్పుడు చంద్రబాబు అంటే విజన్, టెక్నాలజీ, అభివృద్ధి, పరిపాలన వంటి పదాలు గుర్తుకొచ్చేవి. ఇప్పుడు వాటికి తోడు నదులు, నీళ్లు, రైతులు, పంటలు అనే భావోద్వేగ అంశాలను కూడా ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించడంతో ప్రజల్లో వచ్చే స్పందన చెప్పలేనిది. ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా వదిలేయకుండా దానికి ఒక భావోద్వేగ స్పర్శను జోడిస్తున్నారు. నదీమాతకు నమస్కరించడం ద్వారా నీటికి, రైతుకు, భూమికి మధ్య ఉన్న అనుబంధాన్ని వివరిస్తున్నప్పుడు ప్రజలు బాగా కనెక్ట్ అవుతున్నారు. ఆయన ప్రసంగాన్ని ఆసక్తి గమనిస్తున్నారంటే ఇది చంద్రబాబు శైలిలో వచ్చిన చిన్న మార్పు కాదు. ప్రజలకు దగ్గరగా ప్రభుత్వాన్ని తీసుకువెళ్ళాలన్నా తపన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది.

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల క్యాలెండర్ను విడుదల చేసింది. అందులో కేటాయించిన 36 ప్రాజెక్టుల్లో ఏకంగా 14 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికే చెందడం సీమ పట్ల చంద్రబాబుకు ఉన్న అంకితభావానికి నిదర్శనం. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారు. కుప్పంకు నీళ్ళిచ్చామని చెప్పి ట్యాంకర్లతో నీటిని తెచ్చి డ్రామాలు ఆడారు.. కానీ చంద్రబాబు మాత్రమే నిజంగా కుప్పంకు నీటిని తీసుకెళ్లిన మహానాయకుడు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజ్ కూడా పూయలేని చేతకానితనంతో నాటి ప్రభుత్వం విపత్తును కొనితెస్తే టీబీ డ్యామ్ గేట్లను యుద్ధప్రాతిపదికన మార్చి నీటి నిల్వపై భరోసా కల్పించింది చంద్రబాబుఅనేది ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కానీ ఇప్పుడు నేను అనేపదాన్ని సాగునీటి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో చంద్రబాబు ఉపయోగించడం వల్ల ప్రజలకు అన్నగా నేను ఉన్నాననే విశ్వాసాన్ని కలిగిస్తున్నారంటే ఆషామాషి కాదు. 'అను నేను' అంటూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఒక భరోసాను కల్పిస్తున్నారు. ఎందుకంటే చంద్రబాబు మాటల ద్వారా రాష్ట్ర ప్రజలకు ఒక ధైర్యాన్ని కలిగిస్తోందనే చెప్పాలి.కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం తమ బతుకుల్లో వెలుగులు నింపే బాధ్యతను చంద్రబాబు తీసుకుంటారనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఆ నమ్మకంతోనే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

పెండింగ్ ప్రాజెక్టుల్లో కదలిక తీసుకురావడమనేది ఆయనలో ఉన్న పనితీరుకు నిదర్శనం.అంతేకాదు శరవేగంగా ప్రాజెక్టులను పూర్తి చేయించి నీటిని విడుదల చేసి ఫలితాన్ని ప్రభుత్వ పనితీరును ప్రజలకు చూపించడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం.. నదీమాతలకు సాష్టాంగ నమస్కారం చేసే భావోద్వేగాన్ని చూసి ప్రజలు కూడ ఆయన అడుగులో అడుగులు వేయడానికి ముందుకొస్తున్నారు. ఒక మంచి నాయకుడికి లక్ష్యం, విజన్ ఉంటుంది. అదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.అందుకే రాష్ట్ర ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారు. విజనరీ ఉన్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ లో ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమనే చెప్పాలి. అయిదేళ్ల విధ్వంసక పాలనతో రాష్ట్రం అతలాకుతలమైతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పట్టాలు ఎక్కించిన రాజకీయ దురంధరుడు చంద్రబాబునాయుడు. హ్యాట్సాఫ్ సిబిఎన్ సార్

వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు దళిత ద్రోహానికి పరాకాష్ట

**కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (వన్ నేషన్):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. దళిత వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండటం ఓర్వలేకే ఇలాంటి వ్యక్తిగత దాడులకు దిగుతున్నారా అనే అనుమానం కలుగుతోంది. స్పీకర్ ని, వారి కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత ఖండనీయం. దళితుడిని సీఎం చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిన చరిత్ర బీఆర్ఎస్ ది. ఇప్పుడు దళిత స్పీకర్పై దాడి చేయడం వారి దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనం. డిమాండ్లు: తాతా మధు వ్యాఖ్యలపై వెంటనే సమగ్ర విచారణ జరపాలి. వర్తించే చట్టాల ప్రకారం ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్ ఈ ఘటనపై స్పందించి తమ వైఖరిని స్పష్టం చేయాలి.




శేరి సతీష్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు

# కాంగ్రెస్ వైఫల్యాలపై రేవంత్ సర్కార్‌ను నిలదీస్తాం

## - మంద సంజీవరెడ్డి - బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్ర మ అరెస్టులకు నిరసనగా ధర్నా

**మేడిపల్లి /సెప్టెంబర్ 07/వన్ నేషన్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్త యినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేదని, కేవలం మోసాలకే పరిమిత మైందని బోడుప్పల్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తా రు. బోడుప్పల్ అంబేద్కర్





సర్కిల్ వద్ద నిర్వహించిన భారీ నిరసన ధర్నాలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా మాట్లాడుతూ...ప్రజాస్వామ్యాన్ని గొంతు నొక్కాలని చూస్తే రేవంత్ సర్కార్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతా రు. అసెంబ్లీ లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడా నికి సిద్ధమవు తున్న మా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్యా న్ని ఖూనీ చేస్తున్నారు. ఆరు గ్యారంటీ లు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం,ప్రజల సమస్యల పై నిలదీస్తుంటే అణచి వేయాలని చూస్తోం ది. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఏం ఒరగబెట్టారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అక్రమ అరెస్టుల తో ఉద్యమాలను ఆపలేరు, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా ఆగ్రహం తీవ్రస్థాయిలో ఉంటుంది అని మంద సంజీవరెడ్డి హెచ్చరించారు. ప్రజావాణి లో వినతిపత్రం సమర్పణ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాసమస్య లపై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకు లు ప్రజావాణిలో అధికారి కంగా వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యద ర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్, కాటపల్లి రాంచంద్రా రెడ్డి, బందారపు శ్రీధర్‌గౌడ్, తాల్క శత్రజ్ఞ, బొడగల్ల సదానంద్, కృష్ణగౌడ్, యువజన నాయకులు ఉప్పరి విజయ్, మైసగల్ల శ్రీకాంత్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సహారా డెంటల్ వైద్యులకు శుభాకాంక్షలు తెలిపిన నందమూరి రామకృష్ణ

**కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 7 (వన్ నేషన్):** కూకట్ పల్లి నియోజకవర్గం, కే పిహెచ్ బి కాలనీ, JNTU రోడ్ ( ICICI బ్యాంకు ప్రక్కన ) సహారా డెంటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నందమూరి రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మరో అతిధి గోనుగుంట్ల లీలావతి , జీవి ఆంజనేయులు ఎమ్మెల్యే ని కూడా కలవడం జరిగింది. సహారా డెంటల్ వైద్యులు అట్లూరి మనోజ్ ఎండిఎస్, అభినయ బొల్లేపల్లి ఎండిఎస్ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక దంత వైద్య విధానంతో సహారా డెంటల్ లో వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆత్మీయ మిత్రులు వి ఎస్ ప్రసాద్ , వెంకయ్య, బొల్లేపల్లి వెంకట్రావు తో కలిసి పాల్గొనడం జరిగింది.




మీ వేజండ్ల కిషోర్ బాబు
Ex. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు.
తెలుగుదేశం పార్టీ, తెలంగాణ. (కూకట్ పల్లి నియోజకవర్గం)

# రేవంత్ సర్కార్ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ భారీ ర్యాలీ

## దిష్టిబొమ్మ దహనం చేసి నాయకులు నిరసన

**కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (వన్ నేషన్):** సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలు మేరకు కేపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు మరియు బాలాజీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పగడాలు శిరీష బాబురావు ఆధ్వర్యంలో కేపిహెచ్బి డివిజన్లో నిరసన కార్యక్రమం చేపట్టారు... ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేపిహెచ్బి డివిజన్లోని వసంత్ నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజల ఆస్తులను 22 ఎా లో పెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్న నేపథ్యంలో అలాగే కెపిహెచ్బి డివిజన్లోని ప్రజా అవసరాలకు ఉపయోగపడే భూములను వేలకోట్ల రూపాయలుకు అమ్ముకున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా అబద్ధపు 420 హామీలు 6 గ్యారంటీలు వెయ్యి రోజులైనా పూర్తి చేయని నేపథ్యంలో 420 అడుగుల గల బాకీ కార్డు తో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ నుంచి మూడో ఫేస్ జయశంకర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి అక్కడ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సంక్షేమ పథకాలను కూడా రద్దుచేసి అన్ని రంగాల్లో కూడా సంక్షోభం ఏర్పాటు చేసి



ప్రజల జీవనోపాధి కి గండి కొట్టిందని.. ఆర్థిక ఇబ్బందులతో ప్రజలు సతమతమవుతున్నారని రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలనకు నిరసనగా ప్రజలకు అండగా ఉంటామని వారు తెలిపారు ..ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా ,డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు కృష్ణారెడ్డి ,ప్రభాకర్ గౌడ్, వెంకటేష్, రాజేష్ రాయ్,సీనియర్ నాయకులు శ్యామల రాజు, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, కే .పవన్ కుమార్, హరినాథ్, సురేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, కంచరపల్లి నాగరాజు, సుభాష్ గౌడ్ ,రమణ ,రాంబాబు నాయుడు , గఫూర,కచిన్ టైలర్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్ ,రావెల్ షా,మోజేష్, దినేష్, మహిళా నాయకుల అనిత శ్రీపాద ,అరుణ శెట్టి, లక్ష్మీరాజ్యం ,ధనలక్ష్మి, హేమ ,సుబ్బలక్ష్మి ,లక్ష్మి, ఉష, లలిత స్వప్న ,సావిత్రి ,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు..

## భారతీయ జనతా పార్టీ స్ఫూర్తితో రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ఖైరతాబాద్, సెప్టెంబర్,07 (వన్ నేషన్):** హైదరాబాద్ లోని ఖైరతాబాద్‌లో గల విశ్వేశ్వరయ్య భవన్‌లో సమావేశమయ్యే రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన తెలంగాణ రాష్ట్ర విభాగం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా తెలంగాణలో సంస్థ యొక్క భవిష్యత్ అభివృద్ధి కోసం ఒక సమగ్ర మార్గసూచిని రూపొందించడానికి, ఆహ్వానిస్తున్నాము.

జాతీయ అమిత్ షా యువ సంఘటన జాతీయ అధ్యక్షుడు మితేష్ షా గౌరవనీయ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ అతుల్ విశ్వకన్న జీ గౌరవనీయ దక్షిణ భారత ఇంచార్జి మరియు జాతీయ ఉపాధ్యక్షులు. శ్రీ యశ్ పవార్ జీ, గౌరవనీయ కార్యదర్శి, రాష్ట్ర నాయకులు శ్రీ జై దుగ్యాని అంకితభావంతో పనిచేసే కార్యాలయ అధికారులు మరియు ప్రియమైన కార్యకర్తలు, మండల సమన్వయ కర్తలకు, సమావేశం ప్రధానంగా (అజెండా) పై దృష్టి సారిస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా సంస్థాగత నిర్మాణాన్ని





బలోపేతం చేయడం. సంస్థ అభివృద్ధి కోసం భవిష్యత్ ప్రణాళిక మరియు వ్యూహాలు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం మరియు విస్తరించడం. కక్ష్య కార్యకలాపాలలో యువతను సమీకరించడం మరియు భాగస్వామ్యం చేయడం. రాష్ట్ర, జిల్లా మరియు మండల స్థాయి బృందాల మధ్య సమన్వ యాన్ని బలోపేతం చేయడం. రాబోయే కార్యక్రమాలు, చొరవలు మరియు బాధ్యతల గురించి చర్చించడం. రాబోయే కాలానికి సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం. మీ విలువైన హాజరు, సూచనలు మరియు భాగస్వామ్యం సంస్థను బలోపేతం చేయడంలోనూ, మన ఉమ్మడి లక్ష్యాలను సాధించడం లోనూ గణనీయంగా దోహదపడతాయి. మీరు సమావే శానికి హాజరై, మీ విలువైన మద్దతు, మార్గదర్శకత్వం మరియు సహకారాన్ని అందించాలని మేము మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నాము. జాతీయ అమిత్ షా యువ సంఘటన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.

# తల్లిని అవమానిస్తే.. కొడుకు రక్తం మరగదా?

(1వ పేజీ తరువాయి)

మాట్లాడారని, ఇది దళితులకు మాత్రమే జరిగిన అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు కలిగిన అవమానమని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఇది చీకటి రోజని అన్నారు. "బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని, దళిత బంధు ఇస్తామని నమ్మించి.. ఓట్లు వేయించుకొని కేసీఆర్ మోసం చేశారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఖమ్మంలో గిరిజనులకు బేడీలు వేయించి నడిబజార్లో నడిపించారు. సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్కను ప్రధాన ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించారు. అందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లోబరుచుకొని పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. దళితుడిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోయారు" అని గుర్తు చేశారు. ఫాంహౌజ్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో భాష గురించి మాట్లాడారని, ఒకవేళ ఆయన సభకు వస్తే.. చట్టసభల్లో మాట్లాడే భాష, ప్రజా వేదికల్లో మాట్లాడే భాషపై చర్చ పెడదామని భావించానని తెలిపారు. భాషపై స్వీయ నియంత్రణ పెట్టుకోవాలని, సభ్యులు అనాగరికంగా మాట్లాడటాన్ని నియంత్రించాలని, విశృంఖలత్వం, అడ్డగోలుతనం, ఏం మాట్లాడినా చెల్లుతుందనే అహంకారం పోవాలని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# 10న రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



హైదరాబాద్ సెప్టెంబర్07 (వన్ నేషన్) : భూమి కోసం, భుక్తి కోసం,వేట్టి చాకిరి విముక్తి కోసం, దొరల అహంకారాన్ని తగ్గించి,పోరాడిన రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ గారి ఈనెల 10 తారీకు వర్ధంతి ఘనంగా నిర్వహిద్దామని మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య రజక అన్నారు. పెద్దవుర బ్రహ్మయ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో తన ధైర్యసహసాలతో చెరుగని ముద్ర వేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సాగిన పోరాటానికి ఆమె ఒక గొప్ప ప్రతికగా నిలిచారు. సామాజికంగా అణగారిన వర్గాలకు చెందిన సాధారణ మహిళగా జీవితం ప్రారంభించిన ఐలమ్మ దొరల దౌర్జన్యాలకు, వెట్టి చాకిరికి, భూస్వాముల ఆధిపత్యానికి ఎదురు నిలిచి అసాధారణమైన పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. నిజాం పాలన కాలంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతంలో భూస్వాములు, దేశు ్మకులు, దొరల పెత్తనం తీవ్రంగా ఉండేది. పేదలు అనేక రకాల దోపిడికి గురయ్యేవారు. వెట్టి చాకిరి, అక్రమ పనులు, భూములపై పెత్తనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం పెరుగుతున్న సమయంలో చాకలి ఐలమ్మ ధైర్యంగా తన హక్కు కోసం నిలబడ్డారు. జనగాం ప్రాంతంలో పాలకుర్తిలో తమకు చెందిన భూమిని అక్రమించు కోవడానికి ప్రయత్నించిన భూస్వామ్య శక్తులకు లొంగలేదు. తన భూమిని కాపాడుకోవడమే కాకుండా తనలాంటి పేదలు కష్టజీవులు తమ హక్కుల కోసం పోరాడాలనే స్ఫూర్తిని కలిగించారు. ఆమె పోరాటానికి కమ్యూనిస్టులు,ఉద్యమకారులు, రైతంగా పోరాటకారులు, అండగా నిలిచారు. ఐలమ్మ చూపిన తెగువ తెలంగాణ రైతంగ పోరాటంలో ప్రజలకు మరింత ధైర్యాన్ని ఇచ్చింది. "భూమి దున్నేవాడిది అనే నినాదానికి ప్రతిరూపంగా ఐలమ్మ పోరాటం చిరస్థాయిగా నిలిచింది. ఆమె ఒక వ్యక్తి కోసమే మాత్రమే కాకుండా పేద రైతులు, మహిళలు, కూలీలు, అణగారిన వర్గాల ఆత్మగౌరం కోసం పోరాడారు. మహిళలు కూడా అన్యాయానికి వ్యతిరేకంగా ముందుండి పోరాడతారని ఆమె తన జీవితంలో నిరూపించారు. చాకలి ఐలమ్మ జీవితంనేటి తరానికి స్ఫూర్తిదాయకం. సామాజిక నాయం, సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం జరిగే పోరాటంలో ఆమె స్ఫూర్తి చిరస్మరణీయమం. యువత, మహిళలు, ఐలమ్మ పోరాట చరిత్రను తెలుసుకొని ఆమె ఆశయాలను ముందు తీసుకెళ్లే అవసరం ఎంతైనా ఉంది. అందుకే ఆమె వర్ధంతి కార్యక్రమాన్ని వచ నెల 10 తారీకు గ్రామ గ్రామాన మండల మండలాలలో జిహెచ్ఎంసి పరిధిలో పట్టణ ప్రాంతాలలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆమెకు నివాళులర్పిద్దామని అలాగే వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టి, ప్రభుత్వ లాంచనాలతో ఏర్పాటు చేయాలని మన ఆలోచన సాధన సమితి మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బ్రహ్మయ్య పెద్దవూరే అన్నారు. కార్యక్రమంలో కోశీపోజ్ నరహరచారి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సమరభేరి

## కాంగ్రెస్ వైఫల్యాలపై వినతిపత్రం అందజేత



మేడిపల్లి /సెప్టెంబర్ 07/ వన్ నేషన్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడు స్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందన్నారు. కేవలం 100 రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు, వెయ్యి రోజులు పూర్తయినా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేకపోయా రని ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ పలు ముఖ్య డిమాండ్లను తెరపైకి తెచ్చింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీలను తక్షణమే పంపిణీ చేయాలని, ఆడబిడ్డలకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

అలాగే రైతాంగానికి భరోసా కల్పిస్తూ ప్రతి పంటకు రైతు భరోసా, బోనస్ అందించాలని, కొరత లేకుండా ఎరువులు పంపిణీ చేయడంతో పాటు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12,000 సాయం అందించాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులు మరియు విద్యార్థుల సమస్యలను ప్రస్తావిస్తూ.. అర్హులైన యువతకు జాబ్ క్యాలెండర్, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లించా లని, విద్యార్థులకు విద్యా భరోసా పథకాన్ని వర్తింప జేసి పెండింగ్ ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సంక్షేమ పథకాల విషయంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగు లు, బీడీ కార్మికులకు పెంచి న పింఛన్ రూ. 4,000 తక్షణమే అమలు చేయాలని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12,000 అందించాలని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా పడకేసిందని, వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. హామీలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని హెచ్చరించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని జక్క వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, శ్యామల శ్రీనివాస్, ఖదీూ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, బుల్లెట్ శంకర్, జిలాని పాషా, కిరణ్ నాయక్, అమర్ పటేల్, చిరంజీవి, ప్రవీణ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ తీరుపై మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ తీవ్ర ఆగ్రహం...



మేడిపల్లి /సెప్టెంబర్ 07/వన్ నేషన్ : సభకు రాకుండా ప్రతిపక్ష హోదాను ఆస్వాదిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరుపై, అలాగే అసెంబ్లీలో ఆ పార్టీ సభ్యులు వ్యవహరి స్తున్న తీరుపై మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ తీవ్రస్థాయిలో మండి పడ్డా రు. సోమవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సంద ర్భంగా అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు చేపట్టిన నిరసనల పై ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పలు విమ ర్శలు గుప్పించా రు.ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ముతో ప్రతి నెలా వేతనాలు పొందు తూ, ప్రతిపక్ష నాయకుడి హోదాను అనుభవిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాక పోవ డం ఏమిటని వజ్రెష్ యాద వ్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో చర్చిం చాల్సిన బాధ్యత ను విస్మ రించి, బయట ఆందోళనల తో రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం సమంజసం కాదన్నారు. "మీ అధినేత సభకు రారు.. మీరు సభను సజావుగా జరగనివ్వరు. ప్రజల సమస్యలపై చర్చించాలనే చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వం ఎదుట ప్రశ్నలు సంధించాలి. కానీ ప్రజాస్వా మ్య వేదికను అడ్డుకోవడమే లక్ష్యంగా వ్యవహరించడం బీఆర్ఎస్ వైఖరికి నిదర్శ నం" అని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ వద్ద నిరసన పేరిట బీఆర్ఎస్ సభ్యులు చేసిన హడావుడి ప్రజా ప్రతినిధు లకు తగదని వజ్రెష్ యాద వ్ హితవు పలికారు. అసెంబ్లీ వద్ద విధులు నిర్వ హిస్తున్న సమయంలో పోలీసులతో ఘర్షణకు దిగడం, మహిళా పోలీసుల ముందే అర్ధనగ్న ప్రదర్శనలు చేయడం అత్యంత బాధ్య తారాహిత్యమని విమర్శిం చారు.బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధులు సంయమనం పాటించి ప్రజా స్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయా లను వెల్లడించాల్సి ఉండ గా, వీధి రౌడీల మాదిరిగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టసభల గౌరవా న్ని కాపాడాల్సిన వారే నిబంధనలను ఉల్లంఘించే లా ప్రవర్తించడం ప్రజలకు తప్పుడు సందేశం ఇస్తోంద న్నారు.ఇదే సమయంలో, స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎ స్ ఎమ్మెల్సీ తాత మధు ఉపయోగించిన పరుష పదజాలాన్ని వజ్రెష్ యాద వ్ తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్య లు చేయడం ద్వారా బీఆర్ఎస్ నాయకులు తమ దొరతనపు ధోరణిని మరో సారి బయటపెట్టుకున్నారని ఆరోపించారు. స్పీకర్ పదవి కి రాజ్యాంగబద్ధమైన గౌర వం ఉందని, సభ నిర్వహణ బాధ్యతలు చేపట్టే వ్యక్తిపై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉండవ చ్చని, కానీ రాజ్యాంగ పదవుల పట్ల గౌరవం తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ప్రజల సమ స్యలను చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అయినప్పటికీ, బీఆర్ఎస్ సభ్యులు చర్చను పక్కన పెట్టి గందరగోళానికి ప్రాధా న్యం ఇవ్వడం దురదృష్ట కరమని వజ్రెష్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజా సమస్య లపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే సభలో పాల్గొని నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా 'రుద్ర ఈవీ స్పోర్ట్స్' తెలంగాణ డిస్ట్రిబ్యూటర్స్ నూతన కార్యాలయం ప్రారంభం




ఘట్కేసర్ /సెప్టెంబర్ 07/ వన్ నేషన్ : అవుశాపూర్‌లో రుద్ర ఈవీ స్పోర్ట్స్ తెలంగాణ డిస్ట్రి బ్యూటర్స్ నూతన కార్యాల యాన్ని సోమవారం అత్యం త ఘనంగా ప్రారంభించా రు. ఈ కార్యక్రమానికి సుదర్శన్ రెడ్డి ఆహ్వానం మేరకు మల్కాజ్‌గిరి మున్సి పల్ కార్పొరేషన్ 9వ డివిజ న్ మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా విచ్చేశా రు.ఈ సందర్భంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించి న అనంతరం నిర్వాహకుల కు తుంగతుర్తి రవి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రుద్ర ఈవీ స్పోర్ట్స్ సంస్థ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, పర్యావరణహిత విద్యుత్ వాహనాల రంగంలో ఈ వ్యాపారం మరింత అభివృ ద్ధి చెంది అద్భుతమైన వృద్ధి ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ ప్రారంభో త్సవ వేడుకలో ఏ.సుదర్శన్ రెడ్డితో పాటు వ్యాపార భాగ స్వాములు ఎన్. విశ్వనాథ్ గౌడ్, కె. సత్యం గౌడ్, సైది రెడ్డి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో వారి కుటుం బ సభ్యులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ నిర్వా హకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గురువుల సేవలను కొనియాడిన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు



ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ , సెప్టెంబర్ 07: ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్రబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్నతమైన స్థానం ఉందని, "గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అనే శ్లోకంతో గురువులను గౌరవిస్తామని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫ్-గవర్నెన్స్ డేలో భాగంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పాత్రలను పోషించి తరగతులకు బోధించారు. గురు వందనం కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు పుష్పాలు, గ్రీటింగ్ కార్డులు, బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపన్యాసాలు, కవితలు, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్రబాబు చేసిన ప్రసంగం విద్యార్థులకు దశదిశా నిర్దేశం చేస్తూ స్ఫూర్తినిచ్చింది. శివకుమార్ రెడ్డి, శ్రావ్య తమ గానంతో కార్యక్రమాన్ని మరింత ఆకట్టుకునేలా చేసి, వందన సమర్పణ చేశారు. కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు జాతీయ గీతం జనగణమనతో ఘనంగా ముగిసింది.